షణ్ముఖ

SHANMUKHAVELUGU

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు

తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

1 St Year — Happy Work Anniversary.

Good for Health

Best for Readers

సంపుటి : 3 సంచిక : 15 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ గురువారం 15 జనవరి 2026 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 03 ISSUE : 15 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Thursday 15 January 2026 PAGES : 8 PRICE : 3/-





## ప్రతి ఇల్లూ సౌభాగ్యంతో విలసిల్లాలి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 14)

తెలుగు రాష్ట్రాల్లోని పల్లెలు సంక్రాంతి శోభతో కళకళలాడుతున్నాయని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ (ఘుఝుఅ ఖుశ్రీఝుఅ) అన్నారు. ఈ పండుగ అనగానే మన మదిలో మెదిలేది భోగిమంటలు, గంగిరెద్దులు, రంగవల్లులు, హరిదాసు కీర్తనలు, సంప్రదాయ పందేలు, కొత్తదుస్తులు, పిండి వంటలేనని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం రాకతో ఏపీ అంతటా ప్రశాంతత వెల్లివిరుస్తోందన్న సంగతిని వేరే ప్రస్తావించవలసిన అవసరం లేనేలేదన్నారు. "శాంతి, సామరస్యం -మిగతా 2లో

## మానవాళికి పెద్ద ముప్పు ఏఎంఆర్



(షణ్ముఖ వెలుగు,ఢిలీ,జనవరి 14)

యాంటీ మైక్రోబయల్ రెసిస్టెన్స్(ఏఎంఆర్) మానవాళికి అతిపెద్ద ముప్పు అని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వ్యాఖ్యానించారు. రోజురోజుకు అధికమవుతున్న ఈ సవాలును ఎదుర్కొనేందుకు అనుగుణంగా నిర్దిష్ట ప్రణాళికను తయారుచేయాలని నిపుణులను ఆయన కోరారు. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో ఉన్న బయోటెక్నాలజీ పరిశోధనా కేంద్రానికి చెందిన బయోకంటైన్మెంట్ ఫెసిలిటీ-బీఎస్ఎల్ 4కు మంగళవారం శంకుస్థాపన చేసిన ఆయన ఈ మేరకు మాట్లాడారు. ఔషధాలపై ప్రజల్లో అవగాహన అవసరమని అమిత్‌షా నొక్కిచెప్పారు.

"ఏఎంఆర్ అనేది యాంటీబయోటిక్స్‌కు వ్యతిరేకంగా అభివృద్ధి చెందిన నిరోధకత. ఈ విజ్ఞానశాస్త్రాన్ని మరింత కచ్చితం, దృఢంగా చేసేందుకు పరిశోధనలు అవసరం. గర్భిణుల్లో ఏఎంఆర్ తల్లి నుంచి బిడ్డకు వ్యాపిస్తుంది. దీనిని అరికట్టేందుకు నిర్దిష్ట ప్రణాళిక అవసరం. అంటువ్యాధులను నివారించడం, భవిష్యత్తు తరాలను ఏఎంఆర్ నుంచి రక్షించడం మన లక్ష్యం. యాంటీ బయోటిక్స్‌పై కోర్సును పూర్తి చేయకపోవడం, వీటిపై అవగాహన లేకుండా వైద్యులు మందులు సిఫార్సు చేయడం. డాక్టర్ సూచనలు లేకుండా విపరీతంగా యాంటీ బయోటిక్స్‌ను వాడటం వంటివి ఈ పెనుముప్పుకు ప్రధాన కారణాలు. వీటిపై ఏఎంఆర్ అనేది వ్యక్తులకే కాదు, మొత్తం సమాజానికి తీవ్ర ముప్పు. ఇది పుణెలోని వైరాలజీ ల్యాబ్ తర్వాత రెండో అతిపెద్ద, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేస్తున్న మొట్టమొదటి ల్యాబొరేటరీ" అని అమిత్ షా వ్యాఖ్యానించారు.

# అమ్మ చేతిలోనే పిల్లల భవిత

### తొలిసారిగా ఏఐ సాంకేతికతతో 'కేర్ అండ్ గ్రో' యాప్

### నారావారిపల్లె వేదికగా ప్రారంభించిన సీఎం చంద్రబాబు

### రాష్ట్రవ్యాప్తంగా అమలుకు శ్రీకారం



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 14)

పిల్లల ఎదుగుదల అంటే పౌష్టికాహారం, ఎత్తు, బరువు మాత్రమే కాదు.. అంతకుమించిన 'మేధోసంపత్తి' అని చాటిచెప్పేలా ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో ఓ విప్లవాత్మక కార్యక్రమానికి అంకురార్పణ చేశారు. ఆరేళ్లు నిండేలోపే 90% మెదడు ఎదుగుదల పూర్తవుతుందన్న శాస్త్రీయ వాస్తవాన్ని ఆధారంగా చేసుకుని.. చిన్నారుల సమగ్ర వికాసమే లక్ష్యంగా ఏఐ సాంకేతికతతో రూపొందించిన 'కేర్ అండ్ గ్రో' మొబైల్ యాప్‌ను ముఖ్యమంత్రి నారావారిపల్లెలో మంగళవారం ప్రారంభించారు. 'ఆంధ్రా మదర్స్ చైల్డ్ సక్సెస్' పేరుతో ఈ యాప్ అందుబాటులోకి వచ్చింది.

**పౌష్టికాహారం ఒక్కటే సరిపోదు :** అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల శారీరక ఆరోగ్యంపైనే దృష్టిపెడతారు. కానీ అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఈ యాప్‌తో పిల్లల మెదడు పనితీరు, భాషా నైపుణ్యాలు, సామాజిక ప్రవర్తన, గ్రహణశక్తి లాంటి కీలకాంశాలను పరీక్షిస్తారు. 0-6 ఎర్లీ చైల్డ్‌హుడ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలో భాగంగా స్వర్ణనారావారిపల్లెలో పైలట్ ప్రాజెక్టుగా 8 అంగన్‌వాడీ కేంద్రాల్లోని 271 మంది పిల్లలపై జరిపిన పరీక్షల్లో సానుకూల ఫలితాలు వచ్చాయి. స్క్రీనింగ్ తర్వాత 4% పిల్లల్లో తీవ్రమైన ఎదుగుదల లోపాలు ఉన్నట్లు గుర్తించారు. వాటిని సరైన సమయంలో గుర్తించకపోతే వారు భవిష్యత్తులో వెనుకబడిపోయే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**ఏఐ సాయంతో ఇంటివద్దే శిక్షణ :** స్క్రీనింగ్: అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లలకు ఏఐ ఆధారిత స్క్రీనింగ్ ద్వారా 20 నిమిషాలపాటు తెలుగులోనే సులభమైన ప్రశ్నలు వేసి, వారి మెదడు వికాసాన్ని అంచనావేస్తారు. పరీక్ష తర్వాత పచ్చరంగు వస్తే పిల్లల ఎదుగుదల బాగున్నట్లు, ఎరుపు వస్తే వెనకబడి ఉన్నట్లు గుర్తిస్తారు. వ్యక్తిగత ప్రణాళిక: అందరికీ ఒకే రకమైన పాఠాలు కాకుండా, వెనకబడిన పిల్లలకు ప్రత్యేకమైన 'కస్టమైజ్డ్ బ్రెయిన్ డెవలప్‌మెంట్ ప్లాన్' ఇస్తారు. బుక్‌లెట్లు, ఆడియో, వీడియో కృత్యాలను యాప్ ద్వారా అందిస్తారు. -మిగతా 2లో

## ఆరోపణలు సులువే.. ఆధారాలెక్కడ: కెనడాపై భారత రాయబారి ఫైర్



(షణ్ముఖ వెలుగు,ఢిలీ,జనవరి 14)

ఉగ్రవాదాన్ని అరికట్టడంలో కెనడా 40 ఏళ్లుగా విఫలమవుతూనే ఉందని అక్కడి భారత హైకమిషనర్ దినేశ్ పట్నాయక్ అన్నారు. అందువల్లే భారత్ వ్యతిరేక కుట్రలకు ఒట్టావా కేంద్రంగా మారుతోందని విమర్శించారు. కెనడా మీడియా సంస్థ సీబీసీకి దినేశ్ ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య ఘటన ప్రస్తావనకు రాగా.. ఈ కేసులో భారత్‌పై కెనడా ఆరోపణలను ఆయన మరోసారి తిప్పికొట్టారు.

"కెనడా గడ్డ నుంచి జరుగుతోన్న ఉగ్ర కుట్రల గురించి మేం 40 ఏళ్లుగా చెబుతూనే ఉన్నాం. ఉగ్రవాద కట్టడికి ఈ దేశ నేతలెవరైనా చర్యలు చేపట్టారా? ఈ కేసుల్లో (ఎయిరిండియాపై బాంబు దాడి ఘటనను పరోక్షంగా ప్రస్తావిస్తూ) కనీసం ఒక్కరికైనా శిక్ష పడిందా? కెనడా ద్వంద్వ ప్రమాణాలను పాటిస్తోంది. ఉగ్రవాదుల గురించి భారత్ లేవనెత్తినప్పుడు ఆధారాలు కావాలని డిమాండ్ చేస్తోంది. మరి మా దేశంపై కెనడా ఆరోపణలు చేసినప్పుడు కూడా (నిజ్జర్ హత్య కేసు విషయంలో) ఆధారాలు చూపించాలి కదా. ఆరోపణలు చేయడం సులువే. ఆ ఘటనలో భారత ఏజెంట్ల పాత్ర ఉందని చెప్పేందుకు కచ్చితమైన సమాచారం ఉందని పదే పదే చెబుతోంది. మరి అందుకు తగిన ఆధారాలెక్కడ?" అని భారత రాయబారి ప్రశ్నించారు.నిజ్జర్ హత్య కేసుకు సంబంధించి కెనడాలో నలుగురు వ్యక్తులపై కేసు నమోదైందని, ఇప్పటివరకు భారత ప్రభుత్వంపై ఎలాంటి -మిగతా 2లో

## తెలుగు ప్రజల మధ్య చిచ్చు పెట్టేందుకు.. వైకాపా, భారాస కుట్ర

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 14)



రెండు తెలుగు రాష్ట్రాలూ.. రైతులూ బాగుండాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన అయితే తెలుగు ప్రజలు నాశనం కావాలనే దురుద్దేశంతో వైకాపా, భారాసలు వ్యవహరిస్తున్నాయని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరాం మండి పడ్డారు. మంగళగిరిలోని తెదేపా కార్యాలయంలో ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడారు. 'రెండు తెలుగు రాష్ట్రాలూ తనకు రెండు కళ్లు అని చెప్పిన స్టేట్స్‌మన్ చంద్రబాబు. -మిగతా 2లో

## ధాన్యం సేకరణలో సరికొత్త రికార్డు

### రైతుల ఖాతాల్లో రూ.10 వేల కోట్లు జమ

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 14)



రాష్ట్రంలోని రైతుల మోముల్లో సంతోషాన్ని నింపి, వారు కుటుంబ సభ్యులతో సంక్రాంతి వేడుకలు వైభవంగా నిర్వహించుకునేలా కూటమి ప్రభుత్వం చొరవ తీసుకుందని.. ఈ మేరకు ధాన్యం కొనుగోళ్ల ద్వారా ఈ ఖరీఫ్ సీజన్‌లో రూ.10 వేల కోట్లు వారి ఖాతాల్లో జమ చేసి రికార్డు సృష్టించిందని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. గుంటూరు జిల్లా తెనాలిలో మంగళవారం ఆయన మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా 3,572 కేంద్రాల ద్వారా 6,76,848 మంది రైతుల వద్ద నుంచి -మిగతా 2లో

## నిరుపేదల బడి ప్రవేశం జాతీయ లక్ష్యం కావాలి

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 14)



నిరుపేద పిల్లలకు విద్యా సంస్థల్లో ప్రవేశం కల్పించడం మన జాతీయ లక్ష్యం కావాలని సుప్రీంకోర్టు మంగళవారం పిలుపునిచ్చింది. ప్రైవేటు అన్‌ఎయిడెడ్ మైనారిటీయేతర పాఠశాలల్లో 25 శాతం ప్రవేశాలు సామాజికంగా, ఆర్థికంగా వెనకబడిన వర్గాల పిల్లలకు కల్పించడానికి నిబంధనలు రూపొందించాలని కోర్టు సంబంధిత సంస్థలను ఆదేశించింది. ఈడబ్ల్యూఎస్ కేటగిరీకి చెందిన పిల్లలకు ప్రవేశం కల్పించడం ప్రభుత్వాల, స్థానిక అధికారుల బాధ్యత అని జస్టిస్ పి.ఎం.నరసింహ, జస్టిస్ అతుల్ ఎస్ చందూర్కర్‌ల ధర్మాసనం పేర్కొంది. అలా ప్రవేశం పొందే హక్కు తమ పిల్లలకు దక్కలేదని ఫిర్యాదు చేసే తల్లిదండ్రుల సమస్య పరిష్కరించేందుకు కోర్టులు చొరవ చూపాలంది. విద్యాహక్కు చట్టం కింద పాఠశాల ప్రవేశం పొందడంలో ఈడబ్ల్యూఎస్ కేటగిరీ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై దాఖలైన వ్యాజ్యంపై విచారణ జరుపుతూ కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది.

సమీప పాఠశాలలో సీట్లున్నప్పటికీ 2016లో తన పిల్లలకు ప్రవేశం లభించక పోవడంతో ఒకవ్యక్తి బాంబే హైకోర్టు తలుపు తట్టాడు. ఆ వ్యక్తి ఆన్‌లైన్ పద్ధతిలో ప్రవేశ దరఖాస్తు చేసుకోవడంలో విఫలమయ్యాడంటూ పిటిషన్‌ను కోర్టు తిరస్కరించడంతో సుప్రీంకోర్టులో అప్పీలు చేసుకున్నారు. హైకోర్టు ఆదేశానికి వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్ ఎక్కువ కాలం పెండింగులో ఉండటం దురదృష్టకరమని న్యాయమూర్తులు అన్నారు. అమలు చేయడానికి వీలున్న నిబంధనలేవీ లేకుంటే రాజ్యాంగంలోని 21ఏ అధికరణం, విద్యాహక్కు చట్టంలోని సెక్షన్ 12(1)(సి)లు నిరర్థకమవుతాయని కోర్టు పేర్కొంది. సంబంధిత అధికారులు జాతీయ బాల హక్కుల పరిరక్షణ కమిషన్, రాష్ట్రస్థాయి బాలల హక్కుల పరిరక్షణ కమిషన్లతో సంప్రదించి ఈడబ్ల్యూఎస్ విద్యార్థుల ప్రవేశానికి నిబంధనలు రూపొందించాలని ఆదేశించింది.

## టారిఫ్ లపై సుప్రీం తీర్పు వేళ ట్రంప్ కీలక వ్యాఖ్యలు



(షణ్ముఖ వెలుగు,ఢిలీ,జనవరి 14)

ప్రెసిడెంట్ ట్రంప్ టారిఫ్ ల విధానాలతో అంతిమంగా అమెరికన్లకే నష్టమంటూ దాఖలైన పలు వ్యాజ్యాలపై అక్కడి అత్యున్నత న్యాయస్థానం నేడు తీర్పు -మిగతా 2లో

# తిరుప్పావై పారాయణ వైకుంఠ ప్రాప్తికి మార్గం ఆధ్యాత్మిక ఉపన్యాసకులు

పొన్నూరు వేంకట శ్రీనివాసులు అభిభాషణ







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 14)**

ఆనందమయి ఆధ్యాత్మిక పీఠం ఆధ్వర్యంలో గాంధీ రోడ్డులోని గీతా మందిరంలో నిర్వహిస్తున్న తిరుప్పావై ప్రవచనాలు శాస్త్రోక్తంగా ముగిశాయి. ధనుర్మాసం 30 రోజుల పాటు తిరుప్పావై పాశుర పారాయణ చేయడం వలన, ప్రవచనం వినడం వలన వైకుంఠ ప్రాప్తి లభిస్తుందని టిటిడి ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు. జ్ఞాన యోగులకు జ్ఞాన నిష్ట, కర్మయోగులకు కర్మ నిష్ఠ, భక్తి యోగులకు భక్తినిష్ట లభిస్థాయని ఫలశృతిని తెలియజేశారు. భోగి పర్వ దినోత్సవాన్ని పురస్కరించుకొని మాల మార్పిడి ద్వారా గోదా శ్రీ రంగనాథ కళ్యాణాన్ని ఉపన్యాసకులు పొన్నూరు వెంకట శ్రీనివాసులు దంపతులు జరిపించారు. ఈ సందర్భంగా చిన్నారులకు రేగిపళ్ళను పోసి ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో గీతా మందిరం భక్త బృందం కృష్ణ, సురేఖ, అరుణ, రాజేష్, సుబ్రహ్మణ్యం, రాజేశ్వరి, విజయలక్ష్మి, సీత, జయశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా గోదాదేవి కళ్యాణమహోత్సవం



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 14)**

గోదాదేవి కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమానికి ఉభయ దాతలుగా పొదిలి మండల తహశీల్దార్ దంపతులు యం వి కృష్ణారెడ్డి సతీమణి సురేఖ, వెలిశెట్టి వెంకట నారాయణ సతీమణి రవణమ్మలు పాల్గొన్నారు. ఉభయ దాతలు పూజలో కూర్చొని సంపూర్ణ భక్తి భావంతో పూజా కార్యక్రమాలు నిర్వహించి, గోదాదేవి కళ్యాణ మహోత్సవంలో ప్రత్యేకంగా పాల్గొని స్వామి వారి అనుగ్రహాన్ని పొందారు.

# తర్లుపాడులో మహిళలకు ముగ్గుల పోటీలు

**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, జనవరి 14)**

సంక్రాంతి పండుగ సందర్భంగా గురువారం రోజు తర్లుపాడులోని మెయిన్ బజార్ నందు వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో మహిళలందరికీ మధ్యాహ్నం 3 గంటలకు ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గెలుపొందిన విజేతలకు 1,2,3,4 బహుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే 5 కన్సలేషన్ బహుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. పోటీలో పాల్గొన్న ప్రతి మహిళలకు పార్టిసిపేషన్ బహుమతి ఇవ్వబడుతుందన్నారు. మండలంలోని మహిళలందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కాగా పోటీలలో పాల్గొనదలచిన వారు తమ పేరును గురువారం మధ్యాహ్నం 12 గంటల లోపల కొప్పరపు రంగరత్నమ్మ, చినమనగొండ సుబ్రమణ్యం కిరాణా షాప్ నందు పేర్లను నమోదు చేసుకోవాలన్నారు.

మొదటి పేజీ తరువాయి

# అమ్మ చేతిలోనే పిల్లల భవిత

తల్లులే టీచర్లు : యాప్‌లో సూచించిన కృత్యాలను (ప్రాబ్లమ్ సాల్వింగ్, మోటార్ స్కిల్స్) తల్లులు ఇంట్లోనే చేయించాలి. పిల్లలు ఆ పనులు చేస్తున్నప్పుడు వీడియో తీసి యాప్‌లో అప్‌లోడ్ చేయాలి. నిపుణులు వాటిని పరిశీలించి పిల్లల ప్రగతిని ట్రాక్ చేస్తారు. ఆరునెలలకోసారి పరీక్షించి పిల్లల్లో వచ్చిన మార్పును గమనిస్తారు. ఉదాహరణకు ఒక పిల్లాడు సరిగ్గా మాట్లాడలేకపోతే, అతనికి 'స్పీచ్‌థెరపీ' లాంటి చిన్నచిన్న వ్యాయామాలు చేయించి, ఆ వీడియోలను యాప్‌లో అప్‌లోడ్ చేయాలి. అందుకే ఈ విధానంలో తల్లుల పాత్ర కీలకం.

# ప్రతి ఇల్లూ సౌభాగ్యంతో విలసిల్లాలి

ఉన్నచోట రోజూ పండుగే. ఇలాంటి తరుణంలో జరుగుతున్న ఈ సంక్రాంతితో ప్రతి ఇల్లూ సౌభాగ్యంతో విలసిల్లాలని కోరుకుంటున్నాను. సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించి ఉత్తరాయణ పుణ్యాన్ని ప్రసాదించే ఈ పండుగ తెలుగువారందరికీ సర్వైశ్వర్యం ప్రసాదించాలని దేవుడిని కోరుకుంటున్నాను" అని పవన్ పేర్కొన్నారు.

# టారిఫ్ లపై సుప్రీం తీర్పు వేళ ట్రంప్ కీలక వ్యాఖ్యలు

వెలువరించనుంది. టారిఫ్‌ల విషయంలో ట్రంప్ అంతర్జాతీయ అత్యవసర ఆర్థిక అధికారాల చట్టాన్ని అతిక్రమించారా.. లేదా? అనేది కోర్టు నిర్ణయించనుంది. ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు.తాను విధించిన సుంకాలతో తక్కువ సమయంలోనే అమెరికా ద్రవ్యలోటు తగ్గిందని అన్నారు. టారిఫ్ ల వల్ల దేశంలో వినిమయ ఖర్చులు పెరిగాయన్న ఆరోపణలను ఆయన తోసిపుచ్చారు. ఒకవేళ సుప్రీంకోర్టు తీర్పు వ్యతిరేకంగా వస్తే తన మార్గాలు తనకున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ యంత్రాంగం ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తుందని స్పష్టం చేశారు.

విమర్శకులపై మండిపడ్డ ట్రంప్..

టారిఫ్ లను అడ్డుకోవాలంటూ న్యాయస్థానాన్ని ఆశ్రయించిన వారు చైనా ప్రయోజనాల కోసమే తపన పడుతున్నారని ట్రంప్ మండిపడ్డారు. సుంకాలతో అమెరికన్లకు ఎలాంటి సమస్య ఉండదన్నారు. సుంకాల భారం విదేశాలపైనే మోపుతున్నామని, దేశంలో వినిమయ ఖర్చులు పెరిగాయన్న వాదన అర్థరహితమని కొట్టిపారేశారు. ఫెడరల్ బడ్జెట్ ద్రవ్యలోటును తగ్గించడానికి తన టారిఫ్ ల విధానం ఉపయోగపడుతోందన్నారు.

అతి తక్కువ కాలంలోనే ద్రవ్యలోటు 27 శాతం వరకు తగ్గిందని ట్రంప్ పేర్కొన్నారు. టారిఫ్ లు విధించాలన్న తన నిర్ణయం ముమ్మాటికీ సరైనదేనని చెప్పుకొచ్చారు. కోర్టు తీర్పు వ్యతిరేకంగా వస్తే ఇప్పటి వరకు వసూలు చేసిన టారిఫ్ లను తిరిగి చెల్లించడం అసాధ్యమని ట్రంప్ చెప్పారు.

# ధాన్యం సేకరణలో సరికొత్త రికార్డు

41.27 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసిందని వివరించారు. 48 గంటల్లోగా నగదు చెల్లిస్తామన్న మాటకు అనుగుణంగా మంగళవారం నాటికి రూ.10 వేల కోట్లు జమ చేశామని, మరో వారం రోజుల పాటు ఈ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. 78 శాతం మంది రైతులకు కేవలం నాలుగు గంటల్లోనే నగదు చెల్లింపులు చేశామని పేర్కొన్నారు. వాతావరణంలో మార్పులు, క్షేత్రస్థాయిలో గుర్తించిన సమస్యల పరిష్కారం కోసం తొలిసారిగా ధాన్యం తరలింపునకు రైళ్లను సైతం వినియోగించామన్నారు. వాస్తవాలు ఇంత పక్కాగా ఉంటే మాజీ ముఖ్యమంత్రి జగన్‌తోపాటు వైకాపా నాయకులు ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి ఏదేదో మాట్లాడారని విమర్శించారు.

# ఆరోపణలు సులువే.. ఆధారాలెక్కడ: కెనడాపై భారత రాయబారి ఫైర్

అభియోగాలు లేవని దినేశ్ పట్నాయక్ స్పష్టం చేశారు. ఈ కేసులో చట్టం తన పని తాను చేసుకుపోతుందని తెలిపారు. నిజ్జర్ హత్య కేసులో భారత ప్రభుత్వ ఏజెంట్ల పాత్ర ఉందంటూ గతంలో కెనడా చేసిన ఆరోపణలతో ఇరుదేశాల మధ్య దౌత్య విభేదాలు రాజుకున్న సంగతి తెలిసిందే.

# తెలుగు ప్రజల మధ్య చిచ్చు పెట్టేందుకు.. వైకాపా, భారాస కుట్ర

స్వార్థ రాజకీయాలే ప్రధానం అనే విధంగా వైకాపా, భారాస నేతల తీరు ఉంది. పోలవరం ఎత్తును ఒక మీటరు తగ్గించుకుంటే ఏమవుతుందని తెలంగాణ అప్పటి సీఎం కేసీఆర్ అసెంబ్లీలో మాట్లాడితే.. ఆ వ్యాఖ్యల్ని నాటి సీఎం జగన్ ఖండించాల్సింది పోయి... అసెంబ్లీలో పొగడ్తలతో ముంచెత్తారు. ఇప్పుడు అదే జగన్ రాయలసీమ ఎత్తిపోతల పేరుతో కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. స్వార్థ రాజకీయాల కోసం జగన్, భారాస నేతలు పనిచేస్తున్నారు' అని పట్టాభిరాం ధ్వజమెత్తారు.

ఏపీలో జగన్.. తెలంగాణలో కేసీఆర్ డ్రామాలు

'రాయలసీమ ఎత్తిపోతల పథకం, ఇతర ప్రాజెక్టులపై నమస్తే తెలంగాణ, సాక్షి పత్రికలు తప్పుడు కథనాలు రాస్తున్నాయి. రెండు రాష్ట్రాల ప్రజల్ని రెచ్చగొట్టేలా వ్యవహరిస్తున్నాయి. తెలంగాణ నీటికి చంద్రబాబు అడ్డుపడుతున్నారంటూ నమస్తే తెలంగాణ తప్పుడు కథనం ప్రచురించింది. సీమకు బాబు ద్రోహం తలపెడుతూ తెలంగాణకు న్యాయం చేస్తున్నారంటూ సాక్షిలో తప్పుడు కథనం వచ్చింది. ఆ రెండు పార్టీలు, రెండు పత్రికలు, రెండు కుటుంబాలు కలిసి తెలుగు ప్రజలను మోసగిస్తున్నాయి. రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని ఆపింది మేమే అంటూ భారాస నేత హరీశ్‌రావు మాట్లాడిన వార్తను నమస్తే తెలంగాణలో రాస్తారు. సీమ లిఫ్ట్‌ను నేనే ఆపించానంటూ సీఎం రేవంత్ మాట్లాడినట్లు సాక్షిలో రాస్తారు. నీ రాష్ట్రంలో నీ డ్రామా నువ్వు ఆడు.. నా రాష్ట్రంలో నా డ్రామా నేను ఆడతా అంటూ జగన్, కేసీఆర్‌లు వ్యవహరిస్తున్నారు' అని పట్టాభిరాం దుయ్యబట్టారు. 'రాయలసీమకు నీరు ఇచ్చే విషయంలో తెలంగాణ రైతాంగాన్ని కలుపుకొని ముందుకు వెళ్లాలన్నది కూటమి ప్రభుత్వ విధానం. వైకాపా సర్కారు హయాంలో రాయలసీమ ఎత్తిపోతల పథకం పేరుతో వైకాపా నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రూ.1,000 కోట్లు దోచుకున్నారు. అందుకే మిథున్‌రెడ్డి ఆస్తులు పెరిగాయి' అని దుయ్యబట్టారు.



# హ్యాట్రిక్ ఏఎంసీ చైర్మన్ మారం వెంకారెడ్డి యూత్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, జనవరి 14)**

చీమకుర్తి మండలం గాంధీనగర్‌లో మారం వెంకారెడ్డి యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో వరుసగా 8వ సంవత్సరం సంక్రాంతి పండుగను ఘనంగా, అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ప్రతి సంవత్సరం సంప్రదాయానికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తున్న ఈ కార్యక్రమం ఈ సంవత్సరం కూడా ప్రజల విశేష ఆదరణతో విజయవంతంగా సాగింది. ఈ సందర్భంగా గ్రామీణ సంస్కృతిని ప్రతిబింబించే విధంగా ముగ్గుల పోటీలు నిర్వహించబడాయి. ఈ కార్యక్రమములో భాగంగా ముఖ్య అతిధి ఎం.వి.ఆర్ గ్రూప్స్ అధినేత మరియు మాజీ హ్యాట్రిక్ ఏఎంసీ చైర్మన్ మారం వెంకారెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమములో పాల్గొన్న ప్రతి ఒక్క రికి సంక్రాంతి మరియు భోగి శుభాకాంక్షలు తెలియజేసి ఇంకా భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రామాలు నిర్వహిస్తామని తెలియజేశారు. మొదటి బహుమతి – ప్రవీణ(ఫ్రిడ్జ్), రెండవ బహుమతి – గోలి లక్ష్మి (వాషింగ్ మెషిన్ ), మూడవ బహుమతి – గుండా భారతి (డ్రెస్సింగ్ టేబుల్ ) గెలుపొందారు. ఈ ముగ్గులపోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమరో గోపిరెడ్డి సుధీర్‌రెడ్డి, పోకూరి రామకృష్ణారెడ్డి, చింతక్రింది అశోక్, నారాయణ, చిరంజీవి, ఆలపాటి నరసింహారావు, పులకం కోటిరెడ్డి, కోటా రాములు (ఆర్గనైజర్), మారం వెంకారెడ్డి అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయటం జరిగింది.










# పేదల ఆరోగ్యానికి అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి

రాష్ట్ర సాంఘీక, సంక్షేమ శాఖ మంత్రి డోలా

**(షణ్ముఖ వెలుగు, కొండపి, జనవరి 14)**



పేదల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. కొండెపి నియోజకవర్గ పరిధిలోని తూర్పు నాయుడుపాలెంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆయన 68 మంది లబ్దిదారులకు 50 లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి విలేకరులతో మాట్లాడుతూ పేదలు ఆర్యోగ పరంగా ఇబ్బందులు ఎదుర్కొనకూడదని వారికి అండగా నిలబడటానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నారన్నారు. ఇప్పటివరకు కొండపి నియోజకవర్గంలో 1,425 మంది లబ్దిదారులకు 11 కోట్ల రూపాయల పైచిలుకు మొత్తాన్ని ముఖ్యమంత్రి సహాయ నిధి కింద అందించడం జరిగిందన్నారు. త్వరలో రాష్ట్రంలోని ప్రజలకు 25లక్షల రూపాయల ఆరోగ్య బీమా సౌకర్యాన్ని కల్పించడం జరుగుతుందన్నారు. సంజీవని పథకంతో రాష్ట్రంలోని ప్రజలందరి హెల్త్ ప్రొఫైల్ డిజిటలైజేషన్ చేస్తున్నట్లు తెలిపారు. పేద ప్రజల కోసం ఉచితంగా రూ.25 లక్షల ఆరోగ్య భీమా సదుపాయం అందిస్తున్నట్లు తెలిపారు.

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# పొదిలిని అభివృద్ధి పథంలో నడిపిస్తా

## పారిశుద్యం, వీధి లైట్ల పై ప్రత్యేక శ్రద్ధ

**పొదిలి అభివృద్ధికి సహకరించండి**
**ఇంటి పన్నుల బకాయిలు త్వరగా చెల్లించండి**
**పట్టణంలో గతంలో తొలగించిన ఆక్రమణల స్థానంలో**
**తిరిగి ఏర్పాటు చేసుకున్న కట్టడాలు, రేకులు తొలగించాలి**
**నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన నగర కమీషనర్ ఎ మారుతిరావు**




**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 14)**

పొదిలి నగరపంచాయితీ నూతన కమీషనర్ గా ఎ మారుతీరావు బుధవారం పదవీ భాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో తొలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. పొదిలి పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే తన ముందున్న ప్రధాన లక్ష్యమన్నారు. అందుకు పొదిలి పట్టణ ప్రజలు కూడా సహకరించాలన్నారు. అందులో భాగంగా పెండింగ్ ఉన్న రూ.3 కోట్ల ఇంటి పన్నులను త్వరగా చెల్లించి మున్సిపాల్టీ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని ప్రజలను ఆయన కోరారు. ప్రధానంగా పట్టణంలో ఉన్న శానిటేషన్, వీధి లైట్ల విషయం పై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సూచనల మేరకు పొదిలి అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తానని తెలిపారు. మున్సిపల్ కాలువల పై ఆక్రమంగా ఉన్న నిర్మణాలు, షాపుల ముందు వేసిన రేకులను తొలగించుకునేందుకు వ్యాపారస్తులకు నాలుగైదు రోజులు గడువు ఇచ్చి అందరికీ పంచాయతీ సిబ్బంది ద్వారా సమాచారం అందిస్తామన్నారు. షాపు యజమానులు స్వచ్ఛందంగా తొలగించకుంటే తామే మరలా ఆక్రమణల తొలగింపుకు శ్రీకారం చుడతామన్నారు. గతంలో తొలగించిన ఆక్రమణల పై కొద్ది రోజులుగా వ్యాపారస్తులు అవసరమైన నిర్మాణాలు, రేకుల షెడ్లు ఏర్పాటు చేసిన సంగతి తన దృష్టికి వచ్చిందన్నారు. అదే విధంగా వ్యాపారులు ట్రేడ్ లైసెన్స్ బకాయిలను కూడా త్వరగా చెల్లించాలని కోరారు. అదే విధంగా నూతనంగా ట్రేడ్ లైసెన్స్ కావాల్సిన వారు దరఖాస్తు చేసుకుంటే 24 గంటల్లో లైసెన్సు అందజేస్తామని తెలిపారు. బిపిఎస్ స్కిమ్ క్రింద ఆక్రమ కట్టడాలను క్రమబద్ధికరిణ చేసుకొవాలన్నారు. సాగర్ నీటి కనెక్షన్ కొరకు ప్రభుత్వం సూచించిన విధంగా రూ.6000 నగదు చెల్లించి అధికారిక కనెక్షన్ పొందాలన్నారు. త్వరలో అక్రమ నీటి కనెక్షన్‌లన్నింటిని తొలగిస్తామని స్పష్టం చేశారు. పొదిలిని అభివృద్ధి చేయలంటే ప్రజా ప్రతినిధులు, ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమని తెలియజేసారు. ప్రజలు కూడా పొదిలి అభివృద్ధికి తమ వంతు సహాయ, సహకారాలు అందించాలని ఆయన కోరారు. అనంతరం పంచాయతీ సిబ్బంది, మీడియా ప్రతినిధులు, పలువురు నాయకులు ఆయనకు శాలువాలు కప్పి, పూల బొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. (తరువాయి 4లో...)

# వైసీపీలో ప్రోటోకాల్ పంచాయితీ

**అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటున్న మున్సిపల్ ఛైర్మన్**
**మున్సిపల్ ఛైర్మన్ పై అధిష్టానానికి ఫిర్యాదు చేసిన వైసీపీ నాయకులు**
**ఛైర్మన్ హోదాలో ప్రోటోకాల్ మేరకే హాజరవుతున్నా**
**అభివృద్ధే నా అజెండా అంటున్న ఛైర్మన్**





**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జనవరి 14)**

వైసీపీ పాలనలో కనిగిరిలో అభివృద్ధి నామమాత్రమే...స్థానికేతరుడు ఎమ్మెల్యే కావడంతో అభివృద్ధి గురించే పట్టించుకోలేదు. మున్సిపాల్టీలో అభివృద్ధి జరగక పాలకవర్గం చేతులెత్తేసిన పరిస్థితి...గెలిపించిన ప్రజలకు సమాధానం చెప్పలేక మున్సిపల్ ఛైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్‌తో పాటు కౌన్సిలర్లు సతమతమయ్యారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి కనిగిరి పట్టణ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టి నిధులు తెస్తున్నారు. అయితే పట్టణ ప్రథమ పౌరుడు అయిన మున్సిపల్ ఛైర్మన్ గఫార్ అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే ఉగ్రతో కలిసి పాల్గొంటున్నారు. ఛైర్మన్ అంటే గిట్టని వైసీపీ నాయకులు కొందరు టీడీపీ ఎమ్మెల్యే ఉగ్రతో కలిసి ఛైర్మన్ పని చేస్తున్నాడని వైసీపీ అధిష్టానానికి ఫిర్యాదు చేశారు. రెండు రోజుల క్రితం మాచవరంలో రూ.80 లక్షలతో సైడ్ డ్రైన్ కాలువ పనులకు ఎమ్మెల్యే ఉగ్ర భూమి పూజ చేసారు. ఆ కార్యక్రమానికి కూడా ఛైర్మన్ హాజరయ్యారు.

వైసీపీ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి వైసీపీ మున్సిపల్ ఛైర్మన్, కౌన్సిలర్లు అభివృద్ధి పనులకు తీర్మాణాలు ఇస్తున్నారని సోషల్ మీడియాలో హల్చల్ చేశారు. దీని పై స్పందించిన ఛైర్మన్ వర్గీయులు ఆ నాయకుడు గత ఎన్నికల్లో ఏ పార్టీకి ఓటు వేశాడో ఆయనకే తెలియదన్నారు. గత వైసీపీ పాలనలో అప్పటి ఎమ్మెల్యే బుర్రా పాలనలో అభివృద్ధి బండి సున్నా అని ప్రస్తుతం ఎమ్మెల్యే ఉగ్ర ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారని, ఆ పనులకు సంబంధించి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు ఛైర్మన్ వెళ్లడంలో తప్పేమిటి అని ఆయన వర్గీయులు వాదిస్తున్నారు. స్థానికుడైన ఛైర్మన్ అభివృద్ధికి సహకరించకపోతే పట్టణ ప్రజలు హర్షించరన్న విషయాన్ని వైసీపీలోని కొందరు నాయకులు గుర్తించాలని వైసీపీలోనే చర్చ జరగడం గమనార్హం. గతంలో అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయించడంలో విఫలమైన నాయకులు ఇప్పుడు ఛైర్మన్ ఏ పార్టీనో అంటూ విమర్శించడం వారి అవివేకం అన్న విషయాన్ని గుర్తించాలన్నారు. ఛైర్మన్ గఫార్ మొదట్లో కాంగ్రెస్ పార్టీ అని, ఆ తరువాత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనే విషయాన్ని కొందరు నాయకులు గుర్తించాలన్నారు. చీకటి రాజకీయాలు చేసే వైసీపీ నాయకులకు ఛైర్మన్‌ను విమర్శించే అర్హత లేదని ఆయన వర్గీయులు అంటున్నారు. అభివృద్ధే అజెండా గా పని చేస్తున్న ఎమ్మెల్యే ఉగ్రకు అభివృద్ధి పనుల విషయంలోనే సహకరిస్తున్నామన్నారు. ఇప్పటికే కనిగిరి ఎంపిపి డి ప్రకాశం, (తరువాయి 4లో...)

# మార్కాపురంలో సంక్రాంతి సంబరాలు

**ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన ముగ్గుల పోటీలు**

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జనవరి 14)**

మార్కాపురం పట్టణంలోని నాయుడు బజార్లో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో చిన్నారులు ప్రదర్శించిన కోలాటం అందరినీ ఆకట్టుకుంది. అనంతరం మహిళలకు ముగ్గుల పోటీలు, టగ్ ఆఫ్ వార్, మ్యూజికల్ చైర్స్, లెమన్ స్పూన్ తదితర ఆటల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. సంక్రాంతి అంటేనే సంబరాలు నూతన సంవత్సరంలో మొట్టమొదటి పండుగ సంక్రాంతి రైతన్న పండుగ అని పిలుస్తారని కొనియాడారు ఈ సంవత్సరం ప్రజలు అందరూ సుఖసంతోషాలతో జీవించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకుడు, ఎమ్మెల్యే కుమారుడు కందుల విగ్నేష్‌రెడ్డి, కందుల నారాయణరెడ్డి సతీమణి కందుల వసంతలక్ష్మి, మార్కాపురం మార్కెట్ యార్డ్ ఛైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, మాజీ ఏఎంసి ఛైర్మన్ గుంటక సుబ్బారెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ వక్కలగడ్డ మల్లిఖార్జున, జిల్లా నాయకులు తాళ్ళపల్లి సత్యనారాయణ, కౌన్సిలర్లు, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. (తరువాయి 4లో...)







# పెట్రోగిపోతున్న మట్టి మాఫియా



**కొండలను తొలుస్తూ సొమ్ము చేసుకుంటున్న వైనం**
**ఎన్ని ఫిర్యాదులు చేసిన ఎంత మొత్తుకున్నా చేసేదేమీ లేదు**
**సంబంధిత అధికారులందరూ భాగస్తులే**

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జనవరి 14)**

మామూళ్ళ మత్తులో ఓ వైపు మైనింగ్, మరో వైపు రెవిన్యూ శాఖల అధికారులు జోగుతున్నారు. కొండలను సైతం పిండి చేసి మట్టి తరలిస్తున్నా పట్టించుకునే అధికారి కరువయ్యాడని చెప్పడంలో ఏ మాత్రం అతిశయోక్తి లేదు. వివరాల్లోకి వెళితే పెద్దారవీడు మండలంలోని కొత్తపల్లి కొండల నుండి, తోకపల్లి సుంకేసుల ఎస్సీ వాసులకు కేటాయించిన వెలుగొండ పునరావాస కాలనీ నుండి మార్కాపురం పట్టణానికి గత మూడు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా అధిక లోడులతో భారీ వాహనాలతో మట్టి తోలకం చేస్తున్నారు. రెవిన్యూ, మైనింగ్, పోలీస్ వారికి తెలిసినా కూడా ఎవరికి వారే తమకు ఏమీ సంబంధం లేదన్నట్లు వ్యవహరిస్తున్నారు. కోట్లు ఖర్చు చేసి ఇంకా పునరావాస కాలనీకి చేరకముందే రోడ్లను, సమీప కొండలను ధ్వంసం చేస్తున్న మట్టి మాఫియా వాహనాల పై జిల్లా అధికారులు ఏ విధంగా చర్యలు చేపడతారో వేచి చూడాలి మరి...! ప్రభుత్వ సంపదను దోచుకు తింటున్న మట్టి మాఫియా వారి పై చర్యలు తీసుకోవాల్సిన సంబంధిత అధికారులు ఏమైనా దత్తత ఇచ్చారా లేక కొమ్ము కాస్తున్నారా అనేది తేలాల్సి ఉంది....ఎన్ని ఫిర్యాదులు చేస్తే ఏం లాభం. వ్యవస్థలన్నీ ఏమయ్యో అర్థం కాని పరిస్థితి నెలకొంది. కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ వ్యవస్థల పై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లుతుంది... ఇప్పటికైనా అధికారులు కూటమి ప్రభుత్వాన్ని అభాసుపాలు కాకుండా చూడాల్సి బాధ్యత స్థానిక అధికారుల పై ఉంది. మరి ఆ విధంగా చర్యలు చేపడతారో లేక కూటమి ప్రభుత్వంకు మరింత చెడ్డపేరు వచ్చే వరకు మౌనంగా ఉంటారో వేచి చూడాల్సింది.... !! (తరువాయి 4లో...)

## షణ్ముఖ వెలుగు దినపత్రిక నూతన క్యాలండర్‌ను ఆవిష్కరించిన డీఎస్పీ బాలసుబ్రమణ్యం





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జనవరి 14)
కందుకూరు పట్టణంలోని సబ్ డివిజినల్ పోలీస్ కార్యాలయంలో షణ్ముఖ వెలుగు దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను బుధవారం డీఎస్పీ సిహెచ్ బాలసుబ్రమణ్యం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ షణ్ముఖ వెలుగు దినపత్రిక ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారిధిగా పనిచేస్తూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తుందన్నారు. వాస్తవాలను వెలుగులోకి తెస్తూ ప్రజల వైపు నిలబడాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు

### ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జనవరి 14)
కందుకూరు నియోజవర్గ ప్రజలందరికీ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మకర సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మామిడి తోరణాలు, ముత్యాల ముగ్గులు, పిండి వంటలతో ఇళ్లు కళకళలాడాలి. మీ కుటుంబంలో ఆరోగ్యం, ఐశ్వర్యం విరబూయాలి. ఆనందాలు, సంతోషాల నడుమ ఈ సంక్రాంతి పండుగను సాంప్రదాయ బద్ధంగా జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.

## సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామంలో శానిటేషన్ చేయించిన సర్పంచ్ కటికల





(షణ్ముఖ వెలుగు, వెలిగండ్ల, జనవరి 14)
మండలంలోని గుడిపాటి పల్లి గ్రామపంచాయతీలో సంక్రాంతి పండుగ సందర్భంగా సర్పంచ్ కటికల రిబ్కా వెంకటరత్నం అధ్యర్యంలో శానిటేషన్ పనులు నిర్వహించారు. గ్రామ వీధులన్నీ జెసిబితో రోడ్డు కిరువైపులా ఉన్న చిల్ల చెట్లను తొలగించి వీధులలో బ్లీచింగ్ చల్లించారు. వీధులను శుభ్రం చేయించారు. మంచి వాతావరణంలో గ్రామ ప్రజలు పండుగ జరుపుకోవాలని పరిసరాలను శుభ్రం చేసారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు సర్పంచ్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. శానిటేషన్ పనులను వార్డ్ సభ్యులు కటికల అశోక్ దగ్గర ఉండి పర్యవేక్షించారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ నాసర్ వలి, ఎంపీటీసీ పాప బత్తిని నాగేశ్వరరావు, బాబు, డిక్షన్, తదితరులు పాల్గొన్నారు.

# పొదిలిని అభివృద్ధి పథంలో నడిపిస్తా




















# మార్కాపురంలో సంక్రాంతి సంబరాలు



















# వైసీపీలో ప్రోటోకాల్ పంచాయితీ



వెలిగండ్ల ఎంపిపి రామన లక్ష్మీ తిరుపతిరెడ్డిలు సైకిలెక్కారు. పలువురు సర్పంచ్‌లు, ఇతర నాయకులు టీడీపీ కండువాలు కప్పుకున్నారు. కనిగిరి మండలం బొమ్మిరెడ్డిపల్లికి చెందిన 51 వైసీపీ కుటుంబాలు బుధవారం ఎమ్మెల్యే ఉగ్ర సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్యే ఉగ్ర అభివృద్ధి పనులతో దూసుకుపోతుండగా వైసీపీ నాయకులు మాత్రం ఒకరి పై ఒకరు విమర్శించుకుంటూ పార్టీ ని బలహీనపరిచే విధంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలున్నాయి.

# పెట్రేగిపోతున్న మట్టి మాఫియా



# డీజే ఆర్ట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన
# సంక్రాంతి సంబరాలు అదరహో



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 14)
డీజేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఒంగోలులోని మినీ స్టేడియంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. బోగి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలు గ్రామ సీమను తలపించింది. బుధవారం తెల్లవారుజాము బోగి మంటలు వేస్తున్నట్లు ప్రకటించడంతో ఉదయం ఐదు గంటలకల్లా వందలాది మంది వేడుకలు జరిగే మినీ స్టేడియానికి చేరుకున్నారు. అందులోకి అడుగు పెట్టగానే పల్లె పండుగ కనిపించింది. ప్రధాన ద్వారం వద్ద అలంకరించిన గంగిరెద్దులు ఎంతో ఆకర్షణగా నిలిచాయి. గ్రామీణ వాతావరణం ఉట్టిపడేలా పూరి గుడిసె వేశారు. చెరుకు గడ్డలు ఏర్పాటు చేశారు. పక్కనే ఎద్దుల బండిపై ధాన్యం బస్తాలు ఉంచారు. వినాయకుడు, వేంకటేశ్వరస్వామి, దుర్గమ్మ విగ్రహాలను ఏర్పాటు చేశారు. దాని పక్కనే దేవుళ్ళ బొమ్మలతో బొమ్మల కొలువు ఏర్పాటు చేశారు. అందమైన ముగ్గులు వేశారు. పొంగళ్ళు పెట్టారు. హరిదాసు కీర్తనలతో ఆ ప్రాంతం మార్మోగిపోయింది. ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు సంప్రదాయ పంచె కట్టుతో వచ్చారు. ఆయన సతీమణి, డీజేఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ దామచర్ల నాగసత్యలత, వారి కుమార్తెలు అనీషాలక్ష్మీ, తనూజాలక్ష్మిలు పాల్గొన్నారు. 12అడుగులతో ఏర్పాటు చేసిన భోగి మంటను దామచర్లతో పాటు ఆయన కుటుంబ సభ్యులు వెలిగించడంతో ఒక్కసారిగా అక్కడ ఉన్నవారు ఆనందోత్సాహాలతో కేరింతలు వేశారు. దామచర్ల జనార్ధన్ రావు తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి సంప్రదాయ నృత్యం చేయడంతో ఆ ప్రాంతమంతా హోరెత్తింది. దామచర్ల కోడిపందాలు నిర్వహించారు. కోలాట బృందం బోగి మంట చుట్టూ కోలాట ప్రదర్శన చేసింది. ఈ కార్యక్రమంలో నగరంలోని వివిధ డివిజన్ నుండి వచ్చిన టిడిపి నాయకులు కార్యకర్తలు, ఒంగోలు నగర ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

























# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకుందాం

### ప్రజలందరూ సన్నద్ధం కావాలి

### సిపిఎం పిలుపు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 14)
కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి తిలోదకాలు ఇచ్చిందని జిల్లా కార్యదర్శి షేక్ మాబు, నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాని స్థానంలో విబిజి రాంజీ పేరుతో కొత్త చట్టం చేసింది. ఇది కేవలం పేరు మాత్రమే కాదు, ఇది గతంలో ఉన్నచట్టాన్ని పూర్తిగా దెబ్బతీస్తుందన్నారు. పాత చట్టం వల్ల గ్రామీణ కూలీల ఆర్థిక సాంఘిక జీవనంలో కొన్ని మార్పులకు ఎంత తోడ్పడిందన్నారు.. గత 20 సంవత్సరాలుగా దేశంలో వలసలు నివారించింది అన్నారు. భూములు అభివృద్ధి చెందాయి అన్నారు. కరువు ప్రాంతాల్లో ఉద్యాన పంటలు విస్తరణకు, గ్రామాల్లో రోడ్లు కాలువలు, పంచాయతీ, అంగన్వాడీ భవనాలు వంటి మౌలిక సదుపాయాలకు ఈ నిధుల తోడ్పడ్డాయి అన్నారు.. ఇంతటి కీలకమైన ఈ పథకాన్ని బిజెపి ప్రభుత్వం బుల్లోజర్ చేసి ప్రజా హక్కుల కాళ రాస్తుందన్నారు.. దీని నుండి తప్పుకోవడానికి కేంద్రం రాష్ట్రాలపై భారం మోగుతుంది అన్నారు.. గ్రామీణ ప్రజలకు రాష్ట్ర అభివృద్ధి ప్రజలను నష్టం కలిగించే ఈ నూతన చట్టాన్ని వ్యతిరేకించాలని ఈ నెల 18వ తేదీ నుంచి 21వ తేదీ వరకు ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేసే ప్రజల్లో చైతన్య నింపుతామని ఆయన అన్నారు. ఈరోజు పార్టీ నగర కమిటీ ఆధ్వర్యంలో 37వ డివిజన్ గాంధీనగర్ సెంటర్లో భోగిమంటల్లో నూతనంగా తీసుకొచ్చిన జీవో కాపీని దద్దం చేయడం జరిగింది. పని హక్కు ప్రాథమిక హక్కుగా ఉండాలని పని పొందడం కూలీలకు చట్టబద్ధహక్కు అని పని కల్పించకపోతే పరిహారం ఇవ్వాలని ఉంది. నూతన చట్టం ఈ చట్టబద్ధహక్కును కాలు రాసి అవసరాన్ని బట్టి పనులు చేసే విధంగా మార్చింది. ఈ చట్టం అమలుకు నిధులు ఇచ్చే బాధ్యత కేంద్ర ప్రభుత్వానిది.కొత్త చట్టం ప్రకారం 40% నిధులను రాష్ట్ర ప్రభుత్వాల భరించడమే గాక అవసరమైన మొత్తం నిధులను ముందుగా రాష్ట్ర ప్రభుత్వాలు ఖర్చు చేసి ఆ తర్వాత కేంద్రంలోని వసూలు చేయాలట మన రాష్ట్రంలో ప్రతి సంవత్సరం రూ.3,200 కోట్ల భారం పడుతుందన్నారు. అప్పుల్లో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలు ఇంత పెద్ద మొత్తం ఖర్చు చేసి పనులు నిర్వహించడం సాధ్యం కాదు, కేంద్రం రాష్ట్రాలకు హక్కులుగా హరిస్తున్న నేపథ్యంలో సుప్రీంకోర్టు చేసుకున్న పరిస్థితులు కూడా ఉన్నాయన్నారు. ఒకవైపున వ్యవసాయ కార్మిక, రైతు సంఘాల అందరూ 200 రోజులు పని కల్పించాలని, కనీస వేతనం రూ.600లు ఇవ్వాలని పోరాడుతున్న నేపథ్యంలో దానికి తిలోదకాలు ఇచ్చి ఈ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసే విధంగా వుందన్నారు. అలాగే పట్టణ స్థాయిలో కూడా ఉపాధి హామీ పథకం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ పథకం అమలు చేయడం ద్వారా దేశంలో ఉన్నటువంటి భూస్వాములకు కార్పొరేట్లకే లాభాలు జరుగుతాయి తప్ప పేదలకు కాదన్నారు. అందువల్ల మొత్తం గ్రామీణ వ్యవస్థలు దెబ్బతీస్తున్నటువంటి చట్టానికి వ్యతిరేకంగా గ్రామంలో ఉన్నటువంటి ప్రజలందరూ ఐక్యంగా పాల్గొని పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కే సుబ్బారావు, బి రఘురాం, స్థానిక నాయకులు హుస్సేన్, పి రామయ్య, దాసు, తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి, సంప్రదాయాల మధ్య పండుగ జరుపుకోవాలి

(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, జనవరి 14)
హనుమంతునిపాడు మండల ప్రజలకు సానికోమ్ము తిరుపతిరెడ్డి తెలుగు ప్రజల అత్యంత సంప్రదాయబద్ధమైన భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మండల పార్టీ అధ్యక్షుడు మాట్లాడుతూ భోగభాగ్యాల భోగి పండుగ సంబరాలు పంచే సంక్రాంతి పండుగ, కనుమ పండుగ ప్రజలు సంస్కృతి సంప్రదాయాల నడుమ వైభవంగా జరుపుకోవాలని ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు.

## రాష్ట్ర స్థాయి ఒంగోలు జాతి ఎద్దుల పోల్ రాధ పోటీలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 14)
మండలంలోని ఉలిచి గ్రామంలో ఎన్టీఆర్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి ఒంగోలు జాతి ఎద్దుల పోల్ రాధ పోటీలను స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు ప్రారంభించారు. ఉలిచి గ్రామంలో తొలిసారిగా పోల్ రాధ పోటీలను నిర్వహిస్తున్న నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. అంతకు ముందుగా గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహానికి దామచర్ల పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాష్ట్ర స్థాయి పోల్ రాధ పోటీలకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి 12 జతల ఎద్దులు వచ్చాయి. మొదటి స్థానంలో నిలిచిన జట్టుకు 25 వేలు, రెండవ స్థానంలో నిలిచిన జట్టుకు 20 వేలు, మూడవ స్థానంలో నిలిచిన జట్టుకు 15వేలు, నాల్గవ స్థానంలో నిలిచిన జట్టుకు 10 వేలు, ఐదవ స్థానంలో నిలిచిన జట్టుకు 5వేల రూపాయలు అందించనున్నారు. ఈ కార్యక్రమంలో సూర్యశ్రీ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ మండవ మురళీకృష్ణ, అసోసియేషన్ ప్రతినిధులు చుంచు సింగయ్య, మండవ సుబ్బారావు, మన్నే హరిబాబు, చుంచు లక్ష్మీనారాయణ, మండువ మల్లికార్జున, పోకూరి వెంకటేష్, టీడీపి మండల అధ్యక్షుడు గుండపనేని శ్రీనివాసులు పాల్గొన్నారు.

## పిపిపి ప్రతుల దగ్ధం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 14)
రాష్ట్రంలో ప్రభుత్వ వైద్యరంగంలో ప్రైవేటు పెత్తనాన్ని నిరసిస్తూ పి పిపి జీవో ప్రతులను సిపిఐ ఒంగోలు నగర నాయకులు భోగి మంటలలో వేసి బుధవారం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాసులు మాట్లాడుతూ పి పిపి విధానం వల్ల పేదలకు వైద్య విద్యతో పాటు, వైద్యం కూడా దూరం అవుతుందని విమర్శించారు. కేవలం లాభాలే లక్ష్యంగా ప్రైవేటు వ్యక్తులు వైద్య విద్యను వ్యాపారంగా మారుస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తన నిర్ణయాన్ని మార్చుకొని, ప్రభుత్వం రంగంలోని వైద్య కళాశాలలను నిర్మించాలని, పేదవారికి ప్రభుత్వ వైద్యం ఉచితంగా దక్కేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ సంతనూతలపాడు నియోజకవర్గ కార్యదర్శి మురళి, సాలార్, సుబ్బారెడ్డి, మాల్యాద్రి, అంకయ్య, మరియాబాబు, అర్జున్, సురేంద్ర, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

## ముప్పాళ్ళ అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా సంక్రాంతి వేడుకలు



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జనవరి 14)
మండలంలోని ముప్పాళ్ళ అంగనవాడి కేంద్రంలో బుధవారం ఘనంగా సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. పిల్లలు నూతన వస్త్రాలు ధరించి సంబరాల్లో పాల్గొని సందడి చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు మాట్లాడుతూ మన సంప్రదాయాలను సంస్కృతిని రాబోయే తరాలకు పరిచయం చేయాలని ఉద్దేశంతో సంక్రాంతి సంబరాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం విద్యార్థులు అంగనవాడి కార్యకర్తలు రంగు వల్లికలతో ముగ్గులు , భోగి మంటలు వేసి కోలాహలంగా నృత్యాలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు టి పద్మావతి, జి గోవర్ధనమ్మ, ఏ పద్మ, పి గౌతమి, కే అరుణ, శాంతి తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా గోదాదేవి, రంగనాధుల కళ్యాణం





**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జనవరి 14)**

గోదాదేవి రంగనాదుల కళ్యాణ మహోత్సవం రామాలయం వీధిలో గల శ్రీ సీతారాముల వారి దేవస్థానం ప్రాంగణంలో బుధవారం ఉదయం 11 గంటలకు ఎంతో వైభవంగా నిర్వహించారు స్వామివారిలను ఆలయ అర్చకులు ఎంతో సుందరంగా అలంకరించారు. అమ్మవారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో శ్రీ రామ భక్త సమాజం అధ్యక్షులు చెన్నా వెంకట సుబ్రహ్మణ్యం దంపతులు ,గోనుగుంట్ల రామ అనిల్ కుమార్ దంపతులు ఆధ్వర్యంలో రంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు అయ్యారు. అనంతరం విచ్చేసిన భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సెక్రటరీ వాగి చెర్ల వెంకటేశ్వర్లు, కోశాధికారి ఉ ప్పాల నర సింహరావు, ఆర్యవైశ్య సంఘం సెక్రటరీ కొలిపర్తి వెంకట్ స్వామి, బచ్చు వెంగయ్య, అయిత శ్రీరాములు, టంగుటూరి గోవిందరావు, రాచపూడి వెంకటేశ్వర్లు, చెక్క బసవేశ్వరరావు, మునగా ప్రసాద్, కొలిపాకుల సురేష్, అచ్యుత కృష్ణ, రాచర్ల నరేష్, చప్పరపు వీరబ్రహ్మం, కొలిపాకుల వెంకటేశ్వర్లు, పైడిమర్రి కృష్ణారావు, వెంగళరావు గుప్తా, అనిల్ కుమార్, అద్దంకి సుబ్రమణ్యం, అద్దంకి వెంకటేశ్వర్లు, శ్రీ రామ భక్త సమాజం కార్యవర్గ సభ్యులు, రామాలయం యూత్ ఫోర్స్ సభ్యులు, మహిళా భక్తులు పాల్గొన్నారు.

# అమ్మవారిశాల వీధిలో ఘనంగా భోగి వేడుకలు





**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, జనవరి 14)**

అమ్మవారిశాల యూత్ ఆధ్వర్యంలో బద్వేల్ పట్టణంలో అమ్మవారి శాల వీధిలో సంక్రాంతి పండగలో మొదటి రోజు భోగి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రజలు అత్యంత ఉత్సాహంతో భోగి పండుగను అత్యంత వైభవంగా జరుపుకున్నారు ఎన్నడూ లేనివిధంగా తెల్లవారుజామున 3 గంటల నుంచి భోగిమంటలు వేసి పాతదాన్ని వదిలేసి కొత్త దానికి ఆహ్వానం పలుకుతూ భోగి వేడుకలను జరుపుకున్నారు. అలాగే తలంటు స్నానం చేయడం వంటివి ప్రజలలో ఉత్సాహాన్ని నింపాయి. ప్రతి ఏడాది సంక్రాంతి పండుగకు సొంత ఊర్లోకి రావడం మూడు రోజులు పాటు ఈ పండుగను అత్యంత వైభవంగా జరుపుకోవడం ఆనవాయితీ. చిన్న, పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరు ఈ సంక్రాంతి పండగలో భాగస్వాములై జరుపుకోవడం సాంప్రదాయం. ఎక్కడో దూర ప్రాంతాలలో ఉన్న వారు కూడా తమ సొంత ఊరికి రావడం, ఇంటి వద్ద తమకు తోచిన వివిధ రకాల పిండి వంటలు చేసుకోవడం విందు భోజనం చేయడం ఆనవాయితీ. ఇది ప్రతి ఒక్కరు ఈ పండుగను అత్యంత ఉత్సాహంగా జరుపుకోవడం, ఆఖరి రోజున పశువులను అలంకరించి వాటికి పూజలు చేయడం ఆనవాయితి. ఈ ఏడాది సంక్రాంతి పండగ పట్టణంలోని ప్రజలు అత్యంత వైభవంగా జరుపుకున్నారు . అనంతరం అమ్మవారి శాల వీధిలో యూత్ మాట్లాడుతూ కొలపర్తి శరత్, పుచ్చేటి బాల సుబ్రహ్మణ్యం, కుప్పం వెంకట లోకేష్, సుబ్రహ్మణ్యం శర్మ, కొలిశెట్టి సుబ్రహ్మణ్యం, గంగిశెట్టి కృష్ణవంశీ, చలపాటి అనీష్ , పుచ్చేటి వెంకటసుబ్బయ్య పలువురు ప్రజలు అందరికీ భోగి శుభాకాంక్షలు తెలియజేశారు.

# దాదా పీర్ సేవలు అభినందనీయం

## ఫ్రెండ్స్ బ్యాచ్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా దాదా పీర్ జన్మదిన వేడుకలు

## ఏపీయూడబ్ల్యుజే యూనియన్ అధ్యక్షులు భూమిరెడ్డి వెంకటేష్





**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, జనవరి 14)**

సమాజంలో నిరుపేదలకు కుల మతాలకు అతీతంగా సేవలు అందిస్తున్న షేక్ దాదా పీర్ సేవలు అభినందనీయమని ఏపీయుడబ్ల్యాజే యూనియన్ అధ్యక్షులు భూమిరెడ్డి వెంకటేష్, గౌరీ సాయి రెస్టారెంట్ బార్ యజమాని బ్రహ్మదేవుని యర్రం రెడ్డి, పెద్ది మెన్స్ వేర్ పెద్ది సుధాకర్, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, ఆవుల కృష్ణ కిషోర్, ఆడిటర్ సిరిగిరి వెంకటేశ్వర్లు, వార్త జర్నలిస్ట్ వల్లశీ కొండు వెంకటరమణ, పబ్బతి సత్యనారాయణ, మున్సిపాలిటీ డేటా ఎంట్రీ సునీల్ కుమార్, దీపక్ డ్రైవింగ్ స్కూల్ కాలువ చెన్నయ్య, తుమ్మలపెంట సుధాకర్, గురు కాఫీ కేఫ్ సుబ్బరాయుడు, పిన్ని బోయిన నరసింహ, వెంకట్‌తో పాటు పలువురు అన్నారు. షేక్ దాదా పీర్ జన్మదినోత్సవం పురస్కరించుకొని బుధవారం ఫ్రెండ్స్ బ్యాచ్ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో కింగ్ ప్లాజా ఫ్యామిలీ రెస్టారెంట్లో ప్రత్యేక శాలువ పూలమాలలతో ఘనంగా సత్కరించి వారికి పలువురి కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ షేక్ దాదా పీర్ కువైట్ లో ఉంటూ ఎక్కడ ఎవరికి ఏ సమస్య వచ్చిన ఆర్థికంగా వారికి అవసరమైన సహాయ, సహకారాలు అందించడంలో వారి సేవలు మరువలేనిమన్నారు. అలాగే పలు ఆలయాల అభివృద్ధికి వారి వంతు సహాయ, సహకారాలు అందజేస్తూ అనేక రకాలుగా ఇబ్బందుల్లో ఉన్నటువంటి వారికి వారి వంతు సహకారాలు అందించడంలో వారి సేవలు ప్రశంసనీయమన్నారు. మంచితనానికి మారుపేరుగా ఉంటూ ప్రజలు, నాయకుల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్న షేక్ దాదా పీర్ ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని, వారికి వారి కుటుంబ సభ్యులకు కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి, అభయాంజనేయ స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు వారు చేపట్టాలని వారి సేవలను పలువురు ఆకాంక్షించారు. అనంతరం కింగ్ ప్లాజా ఫ్యామిలీ రెస్టారెంట్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక విందు ను అందరూ స్వీకరించారు.

# అసంపూర్తిగా ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్ పనులను వెంటనే పూర్తిచేయాలి

## మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జనవరి 14)**

అసంతృప్తిగా ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్ పనులను వెంటనే పూర్తి చేయాలని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. సమస్య పరిష్కారం కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ఇందిరా కాలనీలోని అసంపూర్తిగా ఉన్నటువంటి అర్బన్ హెల్త్ సెంటర్ భవనాన్ని బుధవారం మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ తనిఖీ చేసి అసంపూర్తిగా ఉన్నటువంటి అర్బన్ హెల్త్ సెంటర్ భవన పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కనిగిరి మున్సిపాలిటీ పరిధిలో రెండు అర్బన్ హెల్త్ సెంటర్లను ప్రభుత్వం మంజూరు చేసి ఒక్కొక్క సెంటర్‌కు రూ.80 లక్షల చొప్పున నిధులు మంజూరు చేసి పనులను ప్రారంభించి ఉన్నారు. కానీ అధికారుల నిర్లక్ష్యం వలన సదరు పనులు ఇంతవరకు పూర్తి కాకపోవడం చాలా హాస్యాస్పదంగా ఉందని చైర్మన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.పట్టణంలోని దేవాంగ నగర్ వద్ద ఉన్నటువంటి మరొక అర్బన్ హెల్త్ సెంటర్ పనులు పూర్తి అయ్యి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉందని దానితోపాటు ఇందిరా కాలనీలోని అర్బన్ హెల్త్ సెంటర్ పనులు పూర్తి కాకపోవడానికి కారణాలు అధికారులు తెలపాల్సిన అవసరం ఉందని అన్నారు. నిధులు కొరాతగా ఉండగా అప్పటి కలెక్టర్ ప్రత్యేకంగా మరల అదనపు నిధులను మంజూరు చేయడం వలన దేవంగ నగర్ లోని అర్బన్ హెల్త్ సెంటర్ భవనము పూర్తి అయిందని అలాగే ఇందిరా కాలనీ అర్బన్ హెల్త్ సెంటర్ ఎందుకు పూర్తి కాలేదు అర్థం కావడం లేదని అందుకు అవసరమైన నిధులు సిద్ధంగా ఉన్నాయని,కాంట్రాక్టర్ నిర్లక్ష్యం అయితే వెంటనే నోటీసు జారీ చేసి వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ ప్రాంతంలోని పేద ప్రజలకి అర్బన్ హెల్త్ సెంటర్ చాలా అవసరమనీ అర్బన్ హెల్త్ సెంటర్ పనులు పూర్తి కాకపోవటంతో ప్రారంభోత్సవానికి నోచుకోకపోవడంతో అద్దె భవనాల్లో నడిచే అర్బన్ హెల్త్ సెంటర్ అటు డాక్టర్లు, సిబ్బంది మరియు ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని, అలాగే పూర్తికాని భవనము అసాంఘిక కార్యకలాపాలకు నిలమవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం పై అధికారులు సత్వర చర్యలు తీసుకొని వెంటనే అర్బన్ హెల్త్ సెంటర్ భవన నిర్మాణమును పూర్తిచేసి ప్రజా ఉపయోగంలోకి తేవాలన్నారు.

# ఎమ్మెల్యే ఉగ్రతో బిజెపి నేత భేటీ



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జనవరి 14)**

ఉమ్మడి ప్రకాశం జిల్లా టిడిపి పార్టీ అధ్యక్షులు, కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డితో బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి బుధవారం టిడిపి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ముందుగా డాక్టర్ ఏలూరి.. ఎమ్మెల్యే ఉగ్రకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. కనిగిరి నియోజక వర్గం పారిశ్రామికంగా అభివృద్ధి చెందేందుకు ఎమ్మెల్యే ఉగ్ర కృషి ప్రశంసనీయమని డాక్టర్ ఏలూరి అన్నారు. అనంతరం కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ఇరువురు చర్చించుకున్నారు. అదే సందర్భంలో పాలక వర్గాల అమలు పరుస్తున్న ప్రభుత్వ పథకాల అమలు గురించి ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని వారు అభిప్రాయ పడ్డారు. వెనుకబడిన మార్కాపురం జిల్లా సమగ్రాభివృద్ధి కోసం కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని కలసిన వారిలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నరాల శ్రీనివాసులురెడ్డి కూడా వున్నారు.

# భోగిమంటల్లో పలు కాపీలు దగ్ధం

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 14)**

ఒంగోలులోని 48వ డివిజన్ దిబ్బల రోడ్డు చైతన్య నగర్ కాలనీలో భోగిమంటలలో గంజాయి డ్రగ్స్ భూతం, లేబర్ కోడ్స్ జీవో కాపీలు, కొత్త ఉపాధి హామీ పథకం జిఓలు సిఐటియు, ఐద్వా ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శికంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ లేబర్ కోర్స్ జీవోలు పాత ఉపాధి హామీ పథకం రద్దు జిఓ తేవడానికి తీవ్రంగా వ్యతిరేకించారు. వీటి వలన ప్రజలు కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారు. కార్మికులు తమ హక్కును కోల్పోవడం జరుగుతుందన్నారు. యూనియన్ పెట్టుకునే హక్కు ఉన్నా అది నిరుపయోగంగా ఉంటుంది. కార్పొరేట్లకు లాభాలు కలిగేకార్మికుల చట్టాలను తెచ్చారని, వీటిని రద్దు చేయాలని కోరారు. ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి, నగర కార్యదర్శి జి ఆదిలక్ష్మి మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్ పిల్లలను, కాలేజీ విద్యార్థులను తీవ్ర ప్రభావానికి గురిచేస్తున్నాయన్నారు. మత్తు పదార్థాలు సేవించడం వలన విద్యార్థులు యువకులు, విచక్షణ లేకుండా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ప్రజలకు, పిల్లలకు నష్టం కలిగించే డ్రగ్స్, గంజాయిని నిర్మూలించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో గంజాయి సాగును నిర్మూలించాలని ప్రభుత్వం అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. గంజాయి, డ్రగ్స్ భూతాన్ని ఐద్వా సీనియర్ నాయకురాలు వై అంజనీదేవి నిప్పు అంటించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి జి రమేష్, సిఐటియు నాయకులు ఎన్ వీరాస్వామి, యం ఆదినారాయణ, సిహెచ్ రామయ్య, రామారావు, ప్రజానాట్య మండలి నాయకులు జి బాలకృష్ణ, ఐద్వా నాయకులు జి కళ్యాణి, పి లక్ష్మి, స్థానిక నాయకులు కే కోటిలింగాచారి, కే ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.






# భక్తితోనే ముక్తి
# ఆధ్యాత్మిక ఉపన్యాసకులు
# పొన్నూరు వెంకట శ్రీనివాసులు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 14)

భగవంతుని పట్ల నిజమైన భక్తి విశ్వాసాలను కలిగి ఉంటే ఆయన అనుగ్రహానికి పాత్రుల మై మోక్షాన్ని పొందగలుగుతామని అందుకు గోదాదేవి ఒక ప్రత్యక్ష నిదర్శనమని ఆధ్యాత్మిక ఉపన్యాసకులు పొన్నూరు వెంకట శ్రీనివాసులు పేర్కొన్నారు. ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరి పీఠపాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో బుధవారం ప్రారంభమైన ధనుర్మాస విశేష కార్య క్రమంలో ఆయన పాల్గొని భక్తితత్వం గోదాదేవి అనే అంశంపై ప్రసంగించారు. జగన్మాత విష్ణుచిత్తుని కుమార్తెగా భూలోకంలో జన్మించి భగవంతుని తన భర్తగా వరించి తరించిందని శ్రీరంగనాథుడు ఆమె భక్తికి మెచ్చి ఆమెను తనలో ఐక్యం చేసుకున్నాడని వివరించారు, భగవంతుడు భక్తికి దాసుడని తన భక్తులను భగవంతుడు ఎప్పుడూ రక్షిస్తూ ఉంటాడని వివరించారు. ధనుర్మాసంలో గోదాదేవి తన చెలికత్తెలతో కూడి ప్రతి ఇంటి వద్దకు వెళ్లి తెల్లవారింది శ్రీరంగనాథుని సేవించేందుకు అందరూ తరలి రండి అంటూ వారికి ప్రబోధించేది, భగవంతుని గొప్పదనాన్ని గోదాదేవి రచించిన పాటలను పాశురాలు అంటారు. వైష్ణవ సాహిత్యంలో వీటికి ఎంతో ప్రాధాన్యత ఉందని తెలిపారు. తన నిర్మల భక్తితో శ్రీరంగ నాథుని భర్తగా పొందగలిగిన ధన్యురాలుగా గోదాదేవి కనిపిస్తుందని గోదాదేవి చరిత్రను ఆదర్శంగా తీసుకొని భక్తులు భగవంతుని అనుగ్రహానికి పాత్రులు అయ్యేందుకు కృషి చేయాలని కోరారు.

పొన్నూరు వెంకట శ్రీనివాసులు ప్రవచనానికి భక్తుల నుండి చక్కటి ప్రతిస్పందన లభించింది. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి , ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీల దేవి కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణారావు ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వరరావు ఆలూరు లక్ష్మీ కుమారి తదితరులు పొన్నూరు వెంకట శ్రీనివాసులును ఘనంగా సత్కరించారు. ధనుర్మాస విశేష కార్యక్రమంలో భాగంగా గురువారం సాయంత్రం 6.30కు శ్రీవారికి ఊంజల సేవ జరుగుతుందని శ్రీగిరి ఆస్థాన సంగీత విద్వాంసులు వివిఎస్ వినోద్ కుమార్ భక్తి సంగీత విభావరి జరుగుతుందని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని కోరారు.

## ఘనంగా ముగిసిన తిరుప్పావై ప్రవచన యజ్ఞం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 14)

జీవాత్మను పరమాత్మలో ఐక్యం చేసే దివ్యమైన మంత్రరాజం తిరుప్పావై అని ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసములు పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు. టిటిడి అళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో సంతపేట సాయిబాబా మందిరం ప్రాంగణంలోని శ్రీవేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ధనుర్మాసం సందర్భంగా గత 30 రోజులుగా నిర్వహిస్తున్న తిరుప్పావై ప్రవచన యజ్ఞం ఘనంగా ముగిసింది. తిరుప్పావై వ్రతానికి శ్రీకారం చుట్టిన గోదాదేవి శ్రీరంగనాథుడిలో ఐక్యమైపోయిన పర్వదినోత్సవాన్ని భోగి పండుగగా జరుపుకుంటామని ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన గోదా శ్రీరంగనాథుల కళ్యాణంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రముఖ వేద పురోహితులు మఠంపల్లి దక్షిణామూర్తి కళ్యాణ క్రతవులు జరిపించారు. నెల రోజులపాటు ఉపన్యాస యజ్ఞాన్ని నిర్వహించిన పొన్నూరు వేంకట శ్రీనివాసులు, పద్మావతి దంపతులను వేద ఆశీర్వచనంతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తిరుప్పావై గోష్టి అధ్యక్షురాలు దామచర్ల లక్ష్మీ ప్రసన్నకుమారి, సంతపేట సాయిబాబా మందిరం అధ్యక్షులు అలహరి చెంచలరావు, అర్చక స్వాములు సుధాకర్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు మండవ మురళీమోహన్

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జనవరి 14)

మండలంలోని ప్రజలకు ఈ సంక్రాంతి సౌభాగ్యాన్ని అందించాలని టీడీపీ యువత జిల్లా ఆర్గనైజింగ్ సెకరెటరీమండవ మురళిమోహన్ అన్నారు. సంక్రాంతి అనగానే మన మదిలో మెదిలేది భోగి మంటలు గంగిరెద్దులు రంగువల్లికలు, హరిదాసు కీర్తనలు, సాంప్రదాయ పందేలు, కొత్త దుస్తులు పిండి వంటలు అని తెలిపారు. ఈ సంక్రాంతి పండగ నాడు ప్రతి ఇల్లు సౌభాగ్యాలతో విలసిల్లాలని ఆయన కోరి శుభాకాంక్షలు తెలిపారు.

# కిక్కిరిసిన జనంతో
# హోరెత్తిన నినాదాలతో దద్దరిల్లిన యర్రగొండపాలెం

### జన సునామీతో నిండిన ఎడ్ల బలప్రదర్శన ఆవరణం

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, జనవరి 14)

ఎటు చూసినా జనమే .. జనం తుపాన్ తో యర్రగొండపాలెం అంతా జనమయం అయిపోయింది. ఎటు చూసినా జనమే... ఏ రోడ్ చూసినా తాటిపర్తి చంద్రశేఖర్ నామస్మరణే. ఎడ్ల బల ప్రదర్శన ఆవరణంలో సముద్రాన్ని తలపించే జనం. యర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలో యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరుగుతున్న జాతీయ స్థాయి ఎడ్ల బలప్రదర్శన 4వ రోజు కార్యక్రమంలో భారీ ఎత్తున ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, మాజీ మంత్రి ఆర్కే రోజా, ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, హిందూపురం మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్, అద్దంకి వైసిపి సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్, మాజీ మంత్రి సాకే శైలజనాథ్, వైసీపీ రాష్ట్ర ఐటి వింగ్ అధ్యక్షుడు పి సునీల్‌రెడ్డి పాల్గొన్నారు.








## మిస్టర్ చాయ్ దుకాణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జనవరి 14)

కందుకూరు పట్టణంలోని మాచవరం రోడ్డులో కొత్తగా ఏర్పాటుచేసిన మిస్టర్ చాయ్ దుకాణాన్ని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు బుధవారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా షాపు నిర్వాహకులు పెయ్యల రవి, పీటర్ బాబులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలుపుతూ వ్యాపారం బాగా జరగాలని, కస్టమర్లను ఆకట్టుకునేలా నాణ్యత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు అప్పనబోయిన నరసింహారావు, ముచ్చు శ్రీనివాసరావు, గుమ్మ శివ, చుంచు వేణు, భవనాసి వెంకటేశ్వర్లు, నాదెండ్ల మధు, అత్తంటి శివకృష్ణ, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# కబడ్డీ పోటీల్లో విజేతలకు బహుమతులు అందించిన ఇంటూరి సందీప్

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 14)

ఉలవపాడులోని బృందావనం లేఔట్‌లో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు బుధవారం జరిగాయి. కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తనయుడు సందీప్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను తిలకించారు. పోటీల్లో మొత్తం 32 టీమ్ లు పాల్గొనగా చినగంజాం బికేస్ స్పోర్ట్స్ క్లబ్ విజేతగా నిలిచింది. బృందావనం లేఅవుట్ కమిటీ టీమ్, నెల్లూరు అకాడమీ టీమ్, కరేడు టెంకాయచెట్లపాలెం టీమ్ లు తర్వాత స్థానాల్లో నిలిచాయి. ఈ నాలుగు టీం లకు ఇంటూరి సందీప్ నగదు బహుమతులు అందించారు. చినగంజాం టీం కు దాత భోగినేని చెంచురామానాయుడు ప్రకటించిన 25,116 రూపాయలను సందీప్ చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉలవపాడు మండల టిడిపి అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉలవపాడు మండల టిడిపి అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, ఇతర నాయకులు పాల్గొన్నారు.











## ఉద్యోగ ఉపాధ్యాయుల ఐఆర్‌ని వెంటనే ప్రకటించాలి వైయస్సార్ టీచర్స్ అసోసియేషన్

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 14)

ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన ఐఆర్ హామీని రెండు సంవత్సరాలు గడుస్తున్న ప్రకటించకపోవడం విచారకరమని వైయస్సార్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కేశవరపు జాలిరెడ్డి, షేక్ జంషీద్ ఒక ప్రకటనలో తెలియజేశారు. డి ఎ అరియర్స్ సిపిఎస్, పెన్షనర్స్ కు సంక్రాంతి కానుక ఇవ్వడం సంతోషదాయకం, అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ ఐ ఆర్ ప్రకటించి ఉన్నట్లయితే ఉద్యోగ ఉపాధ్యాయులందరూ సంక్రాంతి పండుగను ఆనందంగా జరుపుకునే వారిని వారు అన్నారు. ఐఆర్ ఆలస్యం అయితే రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలన్నీ ఏకమై ఉద్యమాన్ని చేపట్టవలసిన పరిస్థితి వస్తుందని, కాబట్టి వెంటనే ఐఆర్ ప్రకటించి ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలని తెలిపారు.

## చాగల్లు శివారులో కోడిపందాల స్థావరాలపై దాడి రూ.23,400 నగదు స్వాధీనం

ఎస్ఐ జి సుబ్బారావు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 14)

మండలం లోని చాగల్లు గ్రామ శివార్లలో బుధవారం కోడిపందాల స్థావరాల పై దాడులు నిర్వహించి కోడిపందాలు ఆడుతున్న 8 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 6 కోళ్లు, రూ.23,400 నగదు స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎస్ఐ జి సుబ్బారావు తెలియజేశారు.

## భోగి పండగ వేడుకలలలో పాల్గొన్న రాష్ట మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 14)

ఒంగోలు లాయర్ పేట లోని వారి నివాసంలో జరిగిన భోగి పండగ వేడుకలలో కుటుంబ సభ్యులతో కలసి భోగి వేడుకలలో మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, శిద్దా లక్ష్మీ పద్మావతి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా సుధీర్ కుమార్ సంప్రదాయ పద్దతిలో భోగి మంటలు వేసి అగ్ని దేవునికి, సూర్య భగవానునికి నమస్కారం చేసుకున్నారు. గంగిరెద్దులకు వస్త్రాలు సమర్పించారు. అనంతరం శిద్దా రాఘవరావు సతీమణి లక్ష్మి పద్మావతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ సంక్రాంతి పండగ అందరికి శుభం కలిగించాలని, పాడి పంటలు, అష్టైశ్వర్యాలు, భోగభాగ్యలతో, సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతున్ని కోరుకుంటున్నట్లు తెలిపారు. నూతన సంవత్సరం, సంక్రాంతి పండగ అందరి జీవితాలలో కొత్త వెలుగులు నింపాలని కోరుకున్నట్లు శిద్దా రాఘవరావు దంపతులు తెలిపారు.

# కల్యాణం కమనీయం గోదా రంగనాయక స్వామి కల్యాణం

**అలరించిన భక్తి సంగీతం**
**శ్రీ హరిహర క్షేత్రంలో వైభవంగా**
**శ్రీ గోదా రంగనాథ స్వామి తిరు కల్యాణ మహోత్సవం**
**కల్యాణం తిలకించిన భక్తులు,**
**గోవింద నామ స్మరణతో తరించిన భక్త జనసందోహం**









(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, జనవరి 14)

ధనుర్మాసం సందర్భంగా చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో బుధవారం మాజీమంత్రి శిద్దా రాఘవరావు, లక్ష్మీ పద్మావతి దంపతులు, మన్యం ఫణి కుమార్ దంపతులు, శిద్దా పాండురంగారావు దంపతులు, శిద్దా సుధాకర్ దంపతులు,శిద్దా కాశీ దంపతులు శిద్దా సురేష్ దంపతులు,చీమకుర్తి నగరానికి చెందిన ఉభయ దాతలు శ్రీ గోదాదేవి రంగనాథ స్వామి వారి తిరు కల్యాణంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా సుధీర్ కుమార్ స్వామి వారికి, అమ్మవారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఆలయ అర్చకులు ధనుర్మాసం పునస్కరించుకొని శ్రీ హరిహర క్షేత్రంలో ప్రాతఃకాలంలో పంచ కలశ స్థాపన, 30వ పాశురం సమర్పణ, అలంకరణ నిర్వహించారు. అనంతరం కల్యాణ ఘట్టంలో స్వామి వారికి సభా ప్రార్ధన, విష్వక్షేశణ ఆరాధన, పుణ్యాహవచనం, రక్షాబంధన్, యజ్ఞోపవేతమ్, సమర్పణ, స్వామి, అమ్మవారికి మధుపర్కాల సమర్పణ, మహా సంకల్పం, కన్యాదానం, సుమూహర్త, మాంగళ్య ధారణ, ముత్యాల అక్షతారోహన, మాల మార్పిడి వేడుక, మహా మంగళ హారతి భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం స్వామి వారికి అమ్మవారికి ఊంజల సేవ, వేద ఆశీర్వాదాలు, తీర్థప్రసాదాల వినియోగం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కల్యాణ ఉభయ దాతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అర్చకులు వెంకట హరి కుమారా చార్యులు, బృందం గోదాదేవి కల్యాణ క్రతువు పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం నిర్వహించారు. టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్ట్ కు చెందిన కళాకారులు కె బాలాజీ, ఏ నాగలక్ష్మి ఆలపించిన అన్నమాచార్య భక్తి పాటలు భక్తులను అలరించటంతో పాటు క్షేత్రం ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఆలయ అర్చకులు సుబ్రహ్మణ్యం శర్మ, హరికృష్ణ శర్మ భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేసారు.

## పలువురిని పరామర్శించిన ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 14)

ఇటీవల అకాల మరణం చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త హాస్పిటల్ కమిటీ మాజీ చైర్మన్ దార్ల మల్లికార్జున కుటుంబాన్ని బుధవారం ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పరామర్శించి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మండల పార్టీ అధ్యక్షులు రాచ గల్ల సుబ్బారావు సతీమణి ఆరోగ్య సమస్యలతో కొంతకాలం నుంచి బాధపడుతున్నారు. ఆమెను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషనల్ డైరెక్టర్ పోకూరి రాంబాబు, మన్నేటికోట గ్రామ పంచాయతీ సర్పంచ్ పులివర్తి బసవయ్య నాయుడు, బడితల శివప్రసాద్, బాపనపల్లి పవన్ కుమార్, తొట్టెంపూడి మాల్యాద్రి, ఎస్కే బాజీ, ఆర్ శివకుమార్, చక్రవర్తుల విజయకుమార్, పలువురు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు భోగి శుభాకాంక్షలు తెలిపిన ప్రొఫెషనల్ వింగ్



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జనవరి 14)

కందుకూరు నియోజకవర్గ ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షురాలు పువ్వాడి మౌనిక ఆధ్వర్యంలో సభ్యులు. కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుని కలిసి భోగి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెషనల్ వింగ్ సభ్యులు వేముల కృష్ణ, ఉన్నం చిరంజీవి, పల్లపోతు వెంగళరావు, నేతి మనోహర్, తోకల సుబ్బారావు, తోకల గోపి, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



## పేకాట స్థావరం పై దాడి చేసిన ఎస్ఐ శివ కృష్ణారెడ్డి ఆరుగురు అరెస్ట్ రూ.2,900 నగదు, 6 సెల్‌ఫోన్లు, 5 బైకులు స్వాధీనం



(షణ్ముఖ వెలుగు, కంభం, జనవరి 14)

కంభం మండలం ఎర్రబాలెం గ్రామ శివారులో జరుగుతున్న పేకాట స్తావరంపై కంభం ఎస్ఐ శివకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పోలీసు బృందం దాడి నిర్వహించింది. ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.2,900 నగదు, 6 మొబైల్ ఫోన్లు, 5 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ప్రజలు చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, పేకాట వంటి అక్రమ ఆటలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ శివకృష్ణారెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## వైసీపీ నుంచి టిడిపిలో చేరిన 51 కుటుంబాలు



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జనవరి 14)

పట్టణంలోని అమరావతి గ్రౌండ్స్‌లో బుధవారం కనిగిరి మండలం బొమ్మిరెడ్డిపల్లి పంచాయతి రాగిమానిపల్లి, గుండ్లపాలెం గ్రామాల నుంచి వైసీపీ నుంచి 51 కుటుంబాలు టిడిపిలో చేరారు. పార్టీలో చేరిన వారందరికీ ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహరెడ్డి పార్టీ కండువాలు కప్పి వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కనిగిరిలో కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్దిని చూసి తాము పార్టీలో చేరినట్లు వారు తెలిపారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com